జర్నలిస్టుల సంక్షేమానికి త్వరలో కొత్త పాలసీ

● మహిళా జర్నలిస్టులు యజమానులుగా ఎదగాలి ● మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి సీతక్క

మన తెలంగాణ/హైదరాబాద్: తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమానికి కొత్త పాలసీని తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క వెల్లడించారు. జర్నలిస్టుల సంక్షేమం, వైద్యం, అభివృద్ధి, వేతనాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఒక కొత్త పాలసీ తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. 'ది జర్నలిస్ట కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్' ఆధ్వర్యంలో జూబ్లీ హిల్స్‌లోని సొసైటీ కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. సొసైటీలోని సీనియర్ మహిళా జర్నలిస్టులను ఆమె ఈ సందర్భంగా సన్మానించారు. సొసైటీ చరిత్రను, జర్నలిస్టుల కోసం సొసైటీ చేస్తున్నకృషిని అధ్యక్ష్యుడు బ్రహ్మాండభేరి గోపరాజు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే ఒక ఉద్యమ ఉత్సాహమని, ఈ రోజుల్లో రకరకాల థీమ్స్ తో మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు. జర్నలిజంలో పని చేస్తున్న మహిళా జర్నలిస్టులు యజమానులుగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. వార్తల సేకరణలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. కుంభకోణాలను బయటికి తీయడానికి కూడా వెనుకాడని ధైర్యవంతులు ఉన్న మీడియా రంగంలో పని చేస్తున్న మహిళలకు సైతం లైంగిక వేధింపులు, వేతనాల్లో అసమానతలు, వివక్షత తప్పడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను ప్రపంచానికి తెలియజేయడంలో మీడియా పాత్ర కీలకం అని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు ఎంతో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆడవారి పట్ల గౌరవం అనేది ఇంటినుంచి ప్రారంభం కావాలనీ, ఇంట్లో పిల్లలకు నేర్పాలి, పాఠశాల్లలో గురువులు నేర్పాలి, పాఠ్యాంశాల్లో చేర్పించాలి అనేది తన అభిమతమని అన్నారు. అలాగే మహిళ అగౌరవపరిస్తే ఏ రకమైన శిక్షలు ఉంటాయనేది కూడా అందరికీ తెలియాలని అన్నారు.

అనంతరం సొసైటీ సభ్యు లు, మహిళా జర్నలిస్టులు కలసి సీతక్క ను ఘనంగా సత్కరించారు. గతంలో మూడు కాలనీలకు కలిపి 36 మంది మహిళా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను సొసైటీ కేటాయించిందనీ, ఇంకా వందకు పైగా మ హిళా జర్నలిస్టులు వెయింటింగ్ లిస్ట్ ఉన్నారని సొసైటీ అధ్యక్షుడు బ్ర హ్మాండభేరి గోప రాజు మంత్రి సీతక్కకు గుర్తు చేశారు. వారికి కూడా పట్టాలు ఇప్పించే బాధ్యత సీతక్క తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, మన తెలంగాణ దిన పత్రిక సంపాదకులు దేవులపల్లి అమర్, దిజర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మాండభేరి గోపరాజు, కార్యదర్శి రవీంద్ర బా బు, ఉపాధ్యక్షుడు లక్ష్మి నారాయణ మసాది, సంయుక్త కార్యదర్శి డా. చల్లా భాగ్యలక్ష్మి, కోశాధికారి భీమగాని మహేశ్వర్ గౌడ్, ఎంసి మెంబర్ కమలాకరా చార్య తోపాటు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో ధర్మపురి మున్సిపల్ కమిషనర్

● సర్వీస్ పొడిగింపు కోసం లంచం అడిగిన అధికారి ● రూ.20 వేలు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఎసిబి అధికారులు

మన తెలంగాణ/ధర్మపురి: మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగి నుండి లంచం తీసుకుంటూ మున్సిపల్ కమిషనర్ ఏసీబీకి పట్టుబడిన సంఘటన గురువారం సాయంత్రం ధర్మపురిలో చోటు చేసుకుంది. బాధితుడు పైడి పెల్లి మహే ష్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... జగిత్యాల జిల్లా ధర్మపురి పురపాలక సంఘంలో గత నాలుగు ఏళ్లుగా పైడిపెల్లి మహేష్ ఏన్విరాన్‌మెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే గత ఆరు నెలలుగా వేతనం రాకపోవడం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. తనకు రావాల్సిన ఆరు నెలల జీతం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కందుకూరి శ్రీనివాస్‌ను చాలా సార్లు అడిగాడు. జీతం ఇవ్వకుండా మహేష్‌ను కమిషనర్ శ్రీనివాస్ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ సంబందంలేని విధులు చెప్పూ, అందరి ముందు హేళన చేస్తున్నాడు. మహేష్ సర్వీస్ పొడిగింపు కోసం సైతం రూ.10 వేలు అడుగగా చెల్లించాడు. జీతం డబ్బుల కోసం మరో రూ. 20 వేలు ఇవ్వాలని శ్రీనివాస్ డిమాండ్ చేయడంతో, బాధితుడు బుధవారం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు గురువారం సాయంత్రం ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో మహేష్ కమిషనర్ శ్రీనివాస్‌కు రూ. 20 వేలు ఇస్తుండగా కరీంనగర్ కమిషనరేట్ ఏసీబీ డిస్పీ రమణమూర్తి, ఇన్‌స్పెక్టర్‌లు కృష్ణ కుమార్, తిరుపతిలు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

స్వాధీనతా ప్రకటన DCB BANK

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 సవరి రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **డిసిబి బ్యాంక్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ట్యాబులర్ ఫారంలో తెలిపిన తేదీలలో **రుణగ్రహీతలకు (రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలకు)** డిమాండ్ నోటీసు జారీచేసి నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును దానిపై తదుపరి వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత రుణ బకాయిలు తిరిగి చెల్లించులలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002లోని సెక్షన్ 14(1) తో చదవబడుతూ మరియు రూల్ 8తో చదవబడుతూ చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింది తెలుపబడిన ఆస్తిని ఈ క్రింది సంతకుదారు **తేదీ: 04 మార్చి, 2025**న **స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతకు, సహ రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను, సహ రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తి గ్రించి వివరణతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే **డిసిబి బ్యాంక్ లిమిటెడ్** వారికి దిగువ తెలిపిన విధంగా సంబంధిత బకాయి మొత్తము క్రింద వర్తించును.

మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

డిమాండ్ నోటీసు తేది	17-12-2024
రుణగ్రహీత(ఱు) మరియు (సహ-రుణగ్రహీత(ల) పేరు	శ్రీ అప్పల సదానందం & శ్రీమతి అప్పల సుజాత
రుణ ఖాతా నెం.	DBLAKOT00493290, DBLAKOT00513694 & DBLAKOT00532637
రావలసిన బకాయి మొత్తం	తేది: 17 డిసెంబర్, 2024 నాటికి రూ. 19,09,755/- (రూపాయలు పంతొమ్మిది లక్షల తొమ్మిది వేల ఏడు వందల యాభై ఐదు మాత్రమే)
స్థిరాస్తి వివరణ	రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ సుల్తానాబాద్ కార్యాలయ పరిధిలో కరీంనగర్ జిల్లా, జమ్మికుంట మండలం, జమ్మికుంట గ్రామ శివారు వద్దగల మొత్తుకుల గూడెం వద్ద సర్వే నం. 806/ఏ/ఫ్, లో 280 చ.గ.లు లేదా 234.08 చ.మీ.ల విస్తీర్ణంలో ఇం.నం. 16-2-51/2, తోగల ఆర్‌సిసి గృహము యావదాస్తి. **పరిహద్దులు: తూర్పు:** దారి, **పడమర:** కె. మల్లయ్య ప్లాట్, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** వి. కాపురావ్ ప్లాట్, (సెక్యూర్డ్ ఆస్తులు).

తేది: 07.03.2025, ప్రదేశం: కరీంనగర్, డిసిబి బ్యాంక్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి

యూనియన్ బ్యాంక్ Union Bank of India అస్సెట్ రికవరీ బ్రాంచ్, నెం. 249/3ఆర్‌టీ, 1వ అంతస్తు, ఎస్.ఆర్. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ - 500038

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 6(2)/ 8(6) క్రింద)
అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)

దిగువవారికి, రుణగ్రహీత చిరునామా : 1) మెస్సర్స్ క్రిష్ణ మధుర కాటన్ (ప్రొప్రైటర్స్), ఇం.నెం.4-63/2, రేపాక, రేగొండ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్- 506348. 2) మేనేజింగ్ పార్టనర్ : శ్రీ ఐక్క రవి తండ్రి యాకయ్య, ఇం.నెం.16-1-144/2/1, జమ్మికుంట, కరీంనగర్ జిల్లా, 3) భాగస్వామి : మిస్ ఐక్క జ్యోతి తండ్రి కుమార స్వామి, ఇం.నెం.23-6-125/9/2, దుర్గా దేవి కాలనీ, శ్యాంపేట్, వరంగల్. 4) భాగస్వామి : శ్రీ గజ రావన్న తండ్రి చంద్రయ్య, ఇం.నెం.4-63/2, రేపాక, రేగొండ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్- 506348.

సర్/ మేడమ్

విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీ ఐక్క రవి కి చెందిన ఆస్తి అమ్మకము.

ఇందుమూలంగా తెలియజేయునది ఏనమగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (పూర్వపు ఆంధ్రా బ్యాంక్) కివింసి క్యాంపస్ బ్రాంచ్, వరంగల్, తెలంగాణ (అనంతరం సదరు ఖాతాను అస్సెట్ రికవరీ బ్రాంచ్, హైదరాబాద్‌కు బదిలీ చేసినారు)** యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్ తేది : **31.08.2023**తో డిమాండ్ నోటీసు జారీ చేసి నిర్ధిత సమయంలోగా బకాయిలు చెల్లించమని కోరడమైనది. కాని బకాయి మొత్తం నిర్ధిత గడువులోగా చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను తేది : **12.01.2024**న అధీకృత అధికారి **స్వాధీనము** చేసుకోవడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనము చేసుకున్న తరువాత కూడా **బ్యాంక్**కు మీరు బకాయి మొత్తం చెల్లించలేదు. కావున ఈ నోటీసు తేదీ నుండి **30 రోజుల** తరువాత ఆన్‌లైన్ విధానం ద్వారా బహిరంగ ఇ-వేలం ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్మటకు అవసరమని భావించినారు. రిజర్వు ధరతో పాటు వేలం తేది మరియు సమయం మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీ చేయు ఇ-వేలము నోటీసు ద్వారా తెలియజేయబడును.

కావున **తేది : 31.12.2024 నాటికి రూ. 1,02,30,076.96** మరియు తదుపరి వడ్డీ, ధరలు, ఛార్జీలు మరియు వ్యయములతో అమ్మకము నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా మీరు చెల్లించినచో, షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకమునకు తదుపరి ఎటువంటి చర్యలు లేకుండా నిలిపివేయబడును మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనల క్రింద మీ ఆస్తులను విడిపించుకొను లభ్యతను పొందగలరని గమనించగలరు.

స్థిరాస్తి వివరణ :

ఆస్తి నెం.1 : కరీంనగర్ జిల్లా, చార్జు నెం.16, జమ్మికుంట మండలం & గ్రామం వద్ద ఇం.నెం.16-1-144/2/1 వద్ద గల నివాస్ భూమి మరియు భవనము యావదాస్తి న్యాయబద్ధ తనఖా. విస్తీర్ణం 170.83 చ.గ.లు, ఆస్తి యజమాని శ్రీ ఐక్క రవి తండ్రి బి. యాకయ్య. **సరిహద్దులు: ఉత్తరం:** ఇం.నెం.16-1-144/2/2లో విక్రయదారు, **దక్షిణం:** ఇం.నెం.16-1-144తో ఎస్. సాంబయ్య, **తూర్పు:** 18' రోడ్, **పడమర:** ఉర్సు కుమార్ ప్లాట్.

తేది : 03.03.2025, ప్రదేశం : హైదరాబాద్ చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బిసి రిజర్వేషన్ల పెంపుపై 3 వేర్వేరు బిల్లులు

● లేనిపక్షంలో న్యాయపరమైన చిక్కులు తప్పవు ● ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత సూచన

మనతెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో బిసిల రిజర్వేషన్లు పెంపునకు అసెంబ్లీలో మూడు వేర్వేరు బిల్లులను ప్రవేశపెట్టాలని బిఆర్ఎస్ ఎంఎల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బిసిలకు రిజర్వేషన్లను పెంచడానికి మూడు వేర్వేరు బిల్లులను ప్రవేశపెట్టాల్సిందేనని, లేదంటే న్యాయపరమైన చిక్కులు ఎదురవుతాయని ప్రభుత్వానికి సూచించారు. ఇది గంభీరమైన అంశం అని, కాబట్టి ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి అడుగులు వేయాలని తెలిపారు. గురువారం నాడు తన నివాసంలో మీడియాలో మాట్లాడుతూ విద్య, ఉద్యోగ రంగాల్లో బిసిల రిజర్వేషన్ అంశం కేంద్ర, రాష్ట్ర ఉమ్మడి జాబితాలో ఉంటుందని, కేవలం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల అంశం మాత్రమే రాష్ట్ర జాబితాలో ఉంటుందని గుర్తు చేశారు. అయితే,

ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యా, ఉద్యోగ రంగాలను, రాష్ట్ర జాబితాలో ఉండే స్థానిక సంస్థల వేర్వేరుగా చేసి రిజర్వేషన్లను కల్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

బిజెపి, కాంగ్రెస్ కలిసి ప్రజాస్వామ్యాన్ని ఓడించాయి

బిజెపి, కాంగ్రెస్ పార్టీల కుటిల రాజకీయ క్రీడలో బిసి బిడ్డలు బలవుతున్నారని ఎంఎల్సీ కవిత పేర్కొన్నారు. కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీ లు గెలిచి, ప్రజాస్వామ్యం ఓడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీలు కలిసి ప్రజాస్వామ్యాన్ని ఓడించాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు బిసియేతర అభ్యర్థులను బరిలోకి దింపాయని, దాంతో పార్టీల పరంగా, సిద్ధాంత పరంగా ఓట్లు చీలాయని, కాబట్టి పోటీ లో ఉన్న బిసి అభ్యర్థి గెలవ లేదని అన్నారు.

ఏసీబీ వలలో విద్యుత్ శాఖ అధికారి

రూ. 70 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఏడీఈ

మన తెలంగాణ/చౌటుప్పల్: ఓ వ్యక్తి నుంచి రూ. 70 వేల లంచం తీసుకుంటూ ప్రత్యక్షంగా చౌటుప్పల్ విద్యుత్ శాఖ ఏడీఈ శ్యామ్‌ప్రసాద్ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక పరిధిలోని తంగడపల్లి రెవెన్యూ పరిధిలో గల అక్రీట్ పరిశ్రమలో సోలార్ విద్యుత్ ప్లాంటు నిర్మాణం జరుగుతోంది. ప్లాంటు నుంచి పరిశ్రమకు విద్యుత్ వాడకం కోసం నూతన మీటర్ కనెక్షన్‌ను ఏడీఈ ఇవ్వాల్సి ఉంది. దీంతో సోలార్ ప్లాంటును నిర్మాణం చేస్తున్న సదరు కాంట్రాక్టర్ ఏడీఈ శ్యామ్ ప్రసాద్‌ను కలిశాడు. అందుకు ఏడీఈ పని పూర్తి చేయాలంటే రూ. 70 వేలు లంచం కావాలని డిమాండ్ చేశాడు. చేసేదేమీ లేక ఏడీఈకి అడిగినంత లంచం ఇచ్చేందుకు కాంట్రాక్టర్ ఒప్పందం కుదుర్చుకున్నాడు. అనంతరం ఏసీబీని ఆశ్రయించి లంచం విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో రంగంలోకి దిగిన జిల్లా ఏసీబీ అధికారులు గురువారం చౌటుప్పల్‌లోని తంగడపల్లి రోడ్డులో గల విద్యుత్ శాఖ కార్యాలయానికి చేరుకున్నారు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం సోలార్ ప్లాంటు కాంట్రాక్టర్ ఏడీఈ శ్యామ్ ప్రసాద్‌కు రూ. 70 వేలను అందజేస్తుండగా వెంటనే పట్టుకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ఏసీబీ డిఎస్‌పి జగదీష్ చందర్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్లు రామారావు, వెంకట్రావులు అవినీతికి పాల్పడిన ఏడీఈని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అతడి వద్ద నుంచి రూ. 70 వేలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే అదే సమయంలో మరో ఇద్దరు ఏసీబీ ఇన్‌స్పెక్టర్లు రఘునందన్, వెంకటేష్‌లు హైదరాబాద్‌లోని కొత్తపేట్‌లో గల ఏడీఈ శ్యాంప్రసాద్ నివాసంలోనూ సోదాలు జరిపారు. విచారణ అనంతరం లంచం తీసుకుంటూ పట్టుబడిన ఏడీఈని నాంపల్లి కోర్టుకు తరలించారు.

నటి రన్యా వెనక ఓ నేత?

● గోల్డ్ స్మగ్లింగ్ కేసులో మరో మలుపు

బెంగళూరు: దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తీసుకొస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన కన్నడ నటి రన్యారావు వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు ముమ్మరం గా సాగుతోంది. తాజాగా ఇది మరో మలుపు తిరిగింది. నటి బంగారం స్మగ్లింగ్ వెనుక ఓ రాజకీయ నాయకుడి హస్తం ఉన్నట్టు కథనాలు బయటికొచ్చాయి. దీంతో ఈ కేసు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. రన్యారావు నివాసం లో పోలీసులు సోదా చేసి స్వాధీనం చే సుకున్న ఆభరణాలు ఓ రాజకీయ నా యకుడి తరపున బెంగళూరు లోని ఓ జువెల్లరీ బొటిక్ నుంచి కొనుగోలు చేసినట్టు పోలీసులు గుర్తించారు. ఈ నగల ధరను ఎవరు చెల్లించారు? ఆ డబ్బు ఎ క్కడి నుంచి వచ్చిందన్న విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ కేసు లో నటికి ఉన్న రాజకీయ పరిచయాల తో సంబంధం లేకుండా చట్టం తన పని తాను చేస్తుందని కర్ణాటక ముఖ్యమంత్రి న్యాయ సలహాదారు ఏఎస్ పొన్నన్న వ్యాఖ్యానించారు. ఇందులో అధికారు ల, రాజకీయ నాయకుల జోక్యం ఉంటే దర్యాప్తులో బయటపడుతుందన్నారు.

కిలో బంగారానికి రూ. లక్ష చొప్పున

రన్యారావు స్మగ్లింగ్ వ్యవహారంలో మరి న్ని కీల క విషయాలు వెలుగులోకి వచ్చా యి. గత ఏడాదిలో ఆమె దాదాపు 30 సార్లు దుబాయ్‌కి వెళ్లొచ్చినట్టు తెలుస్తోం ది. కిలో బంగారం స్మగ్లింగ్ చేసినందుకు గాను ఆమె రూ. లక్ష చొప్పున వ సూలు చేసినట్టు సమాచారం. అంటే ప్ర తిట్రిప్‌నకు రూ.12–13 లక్షలు తీసుకునేదని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఇటీవల దుబాయ్ నుంచి బెంగళూరుకు 14.2 కిలోల బంగారంతో వచ్చిన ఆమె ను విమానాశ్రయం నుంచి నిష్క్రమించే చివరి నిమిషంలో అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

ఓఆర్ఆర్‌పై ప్రమాదం

నీళ్ల ట్యాంకర్‌ను ఢీకొన్న కారు

అక్కడికక్కడే ఇద్దరి మృతి

మన తెలంగాణ/తుక్కుగూడ: మహేశ్వరం తుక్కుగూడ సమీపంలోని రావిరాల గ్రామం దగ్గరలో ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్13పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఔటర్ పై మొక్కలకు నీరు పోస్తున్న నీళ్ల ట్యాంకర్‌ను వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. వాటర్ మెన్ రాములు , కారులో పక్కన కూర్చున్న రవీందర్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవింగ్ చేస్తున్న కృష్ణారెడ్డి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రికి తరలించారు. కారులో ఉన్న వ్యక్తులు నాగర్‌కర్నూల్‌కి, వాటర్ మెన్ కొంగరకాలన్‌కి చెందిన వారుగా గుర్తించారు. వాటర్ ట్యాంకర్ ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించడం వల్లనే ఈ ప్రమాదం చోటుచేసుకుందని అదిభట్ల సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

OMKARA ASSETS RECONSTRUCTION PVT LTD.

ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
CIN No.U67100TZ2014PTC020363
కార్పొరేట్ ఆఫీస్ : కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కేల్కర్ మార్గ్, ఆర్.జి. గడ్కరి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి- 400028.
ఇ-మెయిల్ : rajesh.jumani@omkaraarc.com
అధీకృత అధికారి మొబైల్ నెం. : + 91-93446 84194 / 98840 62068 / 99623 33307

[అనుబంధం-IV-A] (రూల్ 9(1) తో చదువబడు 8(6) నిబంధనలను చూడుము)

స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(ల)/ హామీదారులు మరియు తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదువ పెట్టిన క్రింద తెలిపిన (సెక్యూర్డ్ ఆస్తి(లు)) స్థిరాస్తులను **పుల్‌ఫుల్లన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (FIHFL)** యొక్క అధీకృత అధికారి స్వాధీనము చేసుకొని మరియు ఇ-వేలం ద్వారా అమ్మటకు ప్రతిపాదించినారు. తదుపరి **ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (OARPL) (ఓంకార పిఎస్ 22/2020-21 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న) వారు** తేది : 26.02.2021 నాటి అస్సైన్‌మెంట్ అగ్రిమెంట్ ప్రకారం క్రింద తెలిపిన ఖాతాలలో బకాయి వసూలు చేసుకొనుటకు కంపెనీ అస్సైనర్ నుండి సెక్యూర్డ్‌లతో కలుపుకొని పుల్‌ఫుల్లన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (అస్సైనర్ కంపెనీ) నుండి వసూలు చేసుకొనుటకు ట్రస్టీగా వ్యవహరిస్తున్నారు. కావున సెక్యూరిటీలను అమలుపరిచి మరియు బకాయి వసూలు కొరకు కంపెనీ అస్సైనర్‌గా **OARPL** వారు రంగప్రవేశం చేసినారు కావున బకాయి వసూలు కొరకు క్రింద తెలిపిన సెక్యూర్డ ఆస్తి(లు)లను **OARPL** యొక్క అధీకృత అదికారి అమ్మటకు ఉద్దేశించినారు. **(SARFAESI)** యాక్టులోని సెక్షన్ 13(2) మరియు (4) నిబంధనల క్రింద అన్ని హక్కులను వినియోగించుకొన్నచో క్రింద తెలిపిన సంబంధిత రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(ల)ల నుండి సెక్యూర్డ క్రెడిటార్‌గా **OARPL** కు చెందిన బకాయిలు సంబంధిత కాలములో చూపినట్లు వసూలు చేసుకొనుటకు **"ఎక్కడ ఏలా ఉందో, ఏది ఏలా ఉందో మరియు ఏదైతే ఏలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన అమ్ముబడును. రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(లు), సెక్యూరిటీలు, యజమాని, రావసలసిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద తెలిపిన డిమాండ్ నోటీసు, స్వాధీనత తేది, రిజర్వు తేది, బిడ్డు పెంపుదల మొత్తం, ధరావత్తు, తనిఖీ తేది, సమయం, భూమి వివరములు క్రింద తెలియజేయబడినవి.

రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు	శ్రీ.ఎ. అంజనేయులు & శ్రీమతి. అంగులూరి కుమారి & మెస్సర్స్ సుబ్బమ్మ హెయిర్ ఎంటర్ ప్రైజెస్

సెక్యూర్డ ఆస్తి వివరములు : ఎస్‌ఆర్ఓ వేములవాడ వద్ద నమోదైన సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.**7618/2018** తేది.**14.09.2018** ప్రకారం ఆస్తి శ్రీ. అంగులూరి అంజనేయులు, తండ్రి. శ్రీ. గాలిజే కు చెందియున్నది.
సేల్ డీడ్‌కు అటాచ్ చేసిన సెక్షన్ మ్యాప్‌లో మరింత వివరణంగా తెలిపినట్లు తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రేషన్ ఉప జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా వేములవాడ మండలం, తిప్పాపూర్ గ్రామం పంచాయతి పరిధిలో వేములవాడ మండలం, తిప్పాపూర్ (పిఎన్) గ్రామం పట్ట క్రింద తెలిపిన సరిహద్దులతో మొత్తం **363.00** చ.గ.లు తత్సమాన